ఆసుపత్రిలో సబ్‌కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - పాలకొల్లు

నరసాపురం సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ శుక్రవారం పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఒపి విభాగం, ఇన్ పేషెంట్, ఆపరేషన్ థియేటర్ విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేకపోవడంతో మహిళా రోగులు, గర్భిణులు పడుతున్న ఇబ్బందులను పలువురు సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వైద్యులు, నర్సింగ్, ఆసుపత్రి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏరియా ఆసుపత్రిగా ఉన్నందున సామాన్య ప్రజలు ఎన్నో ఆశలతో ఇక్కడకు వస్తారని, వారికి సేవలందించాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని చెప్పారు. ఆసుపత్రిలో దశలవారీగా వైద్య పరికరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. ఆయన వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్, వైద్యులు భాస్కరరావు, వర్మ, చైతన్య, రవి కుమార్, కమిటీ సభ్యులు చినిమిల్లి గణపతి, చెన్ను విజయ్ ఉన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమామహేశ్వరరావు

సిఐటియు రాష్ట్ర మహాసభ సందర్భంగా..

2న భారీ ప్రదర్శన, బహిరంగ సభ

- హాజరుకానున్న కేరళ సిఎం పినరయి విజయన్
- సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి
- ఐదు రోజులపాటు సాంస్కృతిక ప్రదర్శనలు, సెమినార్లు
- మహాసభ ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, ఎంఎల్‌సి షేక్ సాబ్జి
- మహాసభ నిర్వహణకు అంతా సహకరించాలి
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - భీమవరం

సిఐటియు ఆవిర్భవించాక తొలిసారి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జనవరి 2, 3, 4 తేదీల్లో సిఐటియు 16వ రాష్ట్ర మహాసభ నిర్వహించనున్నామని, ఈ సందర్భంగా రెండో తేదీన భారీ కార్మిక, ప్రజా ప్రదర్శన నిర్వహించనున్నట్లు మహాసభ ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, ఎంఎల్‌సి షేక్ సాబ్జీ తెలిపారు. బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ హాజరు కానున్నారని, ఈ సందర్భంగా 70 వేల మందితో ప్రదర్శన నిర్వహిస్తామని చెప్పారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మిక, ఉద్యోగుల హక్కులు హరించే విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ రూ.15 వేల నుంచి రూ.16 వేలకు మించి ఇచ్చే పరిస్థితి లేదన్నారు. సుమారు మూడు లక్షల మంది కార్మికులకు రూ.11 వేలకు మించి వేతనం రావడం లేదన్నారు. రాష్ట్రంలో వైసిపి అధికారం చేపట్టి మూడున్నరేళ్లు గడిచినా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన ఏఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికుల హక్కులను కాలరాశారని విమర్శించారు. విద్యుత్ ప్రయివేటీకరణతోపాటు అన్ని రంగాల ప్రయివేటీకరణకు కేంద్రం దుందుడుకుగా ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన 11 హామీలు నేటికీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి ఉంటే పెట్రో కారిడార్ వంటివి వచ్చేవని, తద్వారా ఉద్యోగావకాశాలు పెరిగేవన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వాల హయాంలో ఆందోళనలపై నిర్బంధం పెరిగిందని, ప్రశ్నించే గొంతును నొక్కేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటిపై మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులను సంఘటితపర్చి పోరుబాటలో నిలిపేది సిఐటియు ఒక్కటేనన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక కార్మిక చట్టాలను రద్దు చేసి యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చారన్నారు. సుమారు 18 ఏళ్ల నుంచి ఏ ప్రభుత్వమూ కనీస వేతన సవరణ చేయలేదన్నారు. గతంలో అధికారంలో ఉన్న టిడిపిగానీ, గత మూడున్నరేళ్లలో వైసిపి ప్రభుత్వంగాని కనీస వేతన సవరణ ఊసే మరిచాయన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన రూ.12 వందల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా మళ్లించిందని, వాటిని వెంటనే వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతుంటే నిర్బంధం విధిస్తున్నారని విమర్శించారు. మహాసభలో మూడేళ్ల కాలంలో జరిగిన పోరాటాలు, ఆందోళనలు, ఉద్యమాలపై చర్చించి రానున్నకాలంలో చేపట్టాల్సిన ఉద్యమాలకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. భారీ ప్రదర్శన, బహిరంగ సభకు ముందు ఐదు రోజులపాటు పట్టణంలో సాంస్కృతిక ప్రదర్శనలు, సెమినార్లు నిర్వహిస్తామన్నారు. మహాసభ జయప్రదానికి అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆహ్వాన సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ మల్టీప్లెక్స్ వెనుక ఉన్న అల్లూరి శ్రీరామరాజు కల్యాణ వేదికలో ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ మాట్లాడుతూ మహాసభ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. సమావేశంలో ఆహ్వాన సంఘం కోశాధికారి బి.వాసుదేవరావు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకుంటా

- ఆక్వాకు జోన్‌తో సంబంధం లేకుండా రూపాయిన్నరకే కరెంట్
- సబ్సిడీలన్నీ కొనసాగిస్తాం
- 'తాడేపల్లిగూడెం'లో అభివృద్ధి లేదు.. అంతా అవినీతే
- మూడు రోజుల పర్యటన ముగింపు సభలో చంద్రబాబు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, తాడేపల్లిగూడెం

తాము అధికారంలోకి వస్తే ఆక్వా, వరి రైతులను ఆదుకుంటామని, ఆక్వా సాగు చేసే ప్రతి రైతుకూ జోన్‌తో సంబంధం లేకుండా రూ.1.50కే కరెంట్ ఇస్తామని టిడిపి అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మూడు రోజులపాటు సాగిన చంద్రబాబు పర్యటన శుక్రవారం రాత్రి తాడేపల్లిగూడెంలో బహిరంగ సభతో ముగిసింది. తొలి రోజు ఏలూరు కలపర్రు టోల్‌గేట్ నుంచి దెందులూరు, చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటించారు. రెండో రోజు పోలవరం, కొవ్వూరు నియోజకవర్గాల్లో పర్యటించగా చివరిరోజు నిడదవోలు, తాడేపల్లిగూడెంలో నియోజకవర్గాల్లో పర్యటించారు. నూతన పశ్చిమగోదావరి జిల్లాలోకి సాయంత్రం ఆరున్నరకు నందమూరు నుంచి పర్యటన ప్రారంభించారు. నవాబ్‌పాలెంలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఇక్కడ రైతులు తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని జగన్ చిదిమేశారన్నారు. ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా చేశారన్నారు. తాము అధికారంలోకి వస్తే రైతులను ఆదుకుంటామన్నారు. అనంతరం అక్కడి నుంచి తాడేపల్లిగూడెం పట్టణంలో ప్రవేశించి రోడ్‌షోగా శేషమహల్ సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడ చంద్రబాబు మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారని విమర్శలు గుప్పించారు. ప్రశ్నించేవారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమగోదావరి టిడిపికి కంచుకోట అని, 2014లో మాదిరిగానే మళ్లీ అన్ని సీట్లూ గెలిపించాలని కోరారు. బాబాయ్‌ని చంపిన వ్యక్తి సిఎంగా ఉండడానికి అర్హత లేదన్నారు. రోడ్లు అత్యంత దారుణంగా ఉన్నాయని, జగన్ ఉయ్యాల.. జంపాల స్కీమ్ పెట్టారా అంటూ ఎద్దేవా చేశారు. ఉద్యోగులకు పిఆర్‌సి, సిపిఎస్ రద్దు చేయకుండా మోసం చేశారన్నారు. చిల్లర కొట్టు, చిల్లక్కొట్టుడు మంత్రి అంటూ మంత్రి కొట్టు సత్యనారాయణను ఘాటుగా విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి వదిలేసి సొంత పనులు చేసుకుంటున్నారన్నారు. లేవుట్లు వేస్తే ఎకరానికి రూ.పది లక్షలు నిర్మాణదారుల నుంచి పెద్దఎత్తున డబ్బు, షిఫ్ట్ ఆపరేటర్ పోస్టుకు పది లక్షలు, బార్ లైసెన్సులకు రూ.25 లక్షలు తీసుకుంటున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వంలో అవినీతి లేదన్నారు. బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో 400 గజాలు ఆక్రమించారన్నారు. హమాలీల నుంచి టన్నుకు రూ.25 దోచేస్తున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే విమానాశ్రయ భూముల్లో నివాసం ఉంటున్నవారికి పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. గతంలో కొన్ని కారణాల ఇవ్వలేకపోయామన్నారు. టిడిపి నేత కురెళ్ల రఘుబాబు మాట్లాడుతూ తనపై 18 కేసులు పెట్టారని, నాన్ బెయిల్‌బుల్ కిడ్నాప్ కేసులు పెట్టి తీవ్రంగా వేధిస్తున్నారన్నారు. చంద్రబాబు మాట్లాడుతూ ఇలాంటివి ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదన్నారు. సభ అనంతరం చంద్రబాబు గన్నవరం బయల్దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

ఉపాధి హామీ.. నిధుల లేమి..!

కేంద్ర ప్రభుత్వ విధానాలతో అల్లాడుతున్న వ్యవసాయ కార్మికులు

బకాయి వేతనాల కోసం తప్పని పోరుబాట

ప్రజాశక్తి - పశ్చిమ డెస్క్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాకులను కొట్టి గద్దలకు వేస్తున్న చందంగా పేదలపై పన్నుల భారాలు మోపి వసూలు చేసిన డబ్బు బడా పెట్టుబడిదారులకు అప్పనంగా దారబోస్తోంది. కరోనా ప్రభావం తదితర కారణాల రీత్యా లక్షలాది చిన్న పరిశ్రమలు మూతపడి కోట్లాది మంది కార్మికులకు ఉపాధిలేక వలస బాటపట్టారు. ఈ తరుణంగా గ్రామీణ భారతంలో పేద, మధ్య తరగతి రైతులు చేసిన అప్పులు తీర్చలేక భూములు అమ్ముకుని వ్యవసాయ కార్మికుల జాబితాలో చేరుతున్నారు. ఫలితంగా పనిలో పోటీ ఏర్పడి వేతనాలు పడిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పనులకు నిధుల కేటాయింపు పెంచి ప్రజల కొనుగోలు శక్తి పెంచే చర్యలు చేపట్టాలి. బడ్జెట్లో రూ.2.40 లక్షల కోట్లు కేటాయించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ఇవేమీ పట్టని కేంద్రం గతంకన్నా ఈ బడ్జెట్లో రూ.25 వేల కోట్లు కేటాయింపు తగ్గించడం కూలీల పట్ల బిజెపి ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఏపాటిదో చెప్పకనే చెబుతోంది. పైగా ఉపాధి పనుల్లో మార్పులు తెచ్చి కూలీలను దూరం చేసే విధంగా వ్యవహరిస్తోంది. ఒకపూట పని స్థానంలో రెండు పూటలు పని చేయాలని, 20 మంది ఉండే గ్రూపుని 40 లేదా 50 మంది గ్రూపుగా మార్పు చేస్తూ, మహిళలనే గ్రూపులీడర్‌గా ఎంపిక చేసి సైట్ సూపర్‌వైజర్‌ను నియమిస్తున్నారు. దీనివల్ల ఉపాధి హామీ పనులపైనా ఆధారపడి జీవిస్తున్న ఎస్‌సి, ఎస్‌టిల్లో చదువుకున్న మహిళలు లేక నష్టపోతున్నారు. చేసిన పనికి నెలలు తరబడి బిల్లులు ఇవ్వడంలేదు. మన రాష్ట్రంలో ఇప్పటి వరకు వేసవిలో సమ్మర్ అలవెన్స్ పేరిట అదనపు వేతనం ఇచ్చేవారు. అది నేడు రద్దు చేయడంతో వేతనాలు మరింతగా తగ్గిపోయాయి. రూ.250 రావాల్సిన చోట రూ.100కు మించడం లేదు. ఈ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టవంతంగా అమలు చేయాలని అనేకమంది ఆర్థికవేత్తలు, ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రజాతంత్రవాదులు డిమాండ్ చేస్తుంటే కేంద్రం దానికి భిన్నంగా ముందుకు సాగుతోంది.

జిల్లాలో వ్యవసాయ కార్మికులు, పేదల కొనుగోలు శక్తి పెరుగుతుంది అంటే అది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారానే అని చెప్పొచ్చు. ఈ కాలంలో ఉపాధి హామీ కూలీలకు వేతనాలు సకాలంలో అందకపోవడం, చట్టప్రకారం ఇవ్వకపోవడం వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లింగపాలెం, పెదవేగి, దెందులూరు, చింతలపూడి మండలాలతోపాటు ఏజెన్సీ ప్రాంతంలో పేదలకు వ్యవసాయ పనులు లేని రోజుల్లో ఉపాధి హామీ పనులు ఆసరాగా నిలిచాయి. అలాంటి పనుల కల్పనలో ఈ జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉందని జిల్లా అధికారులు చెబుతున్నా ఆచరణలో ఇంకా లోటు కనబడుతూనే ఉంది. తెలంగాణ నుండి ఆంధ్రాలో కలిసిన మండలాల్లోని కూలీలకు వేతనాలు అందడం లేదు. ఆయా మండలాల్లో ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. జిల్లాలోని 27 మండలాల్లోనూ ఈ పనుల కల్పన మరింత పెరగాల్సి ఉంది. కూలీలు తమ బకాయిల కోసం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన రోడ్డెక్కి వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తే గాని సొమ్ములు ఖాతాల్లో జమకాని పరిస్థితి ఉంది. రానున్న రోజుల్లోనైనా 200 రోజులు పని చూపడంతోపాటు కనీస వేతనం రూ.600 వచ్చేలా ప్రభుత్వం, అధికారులు చర్యలు చేపట్టాలి.

ఉపాధి కూలీల సమస్యలపై నిరంతర పోరు

పివి.రామకృష్ణ, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

జిల్లాలో ఉపాధి కూలీలు, పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త జిఒలో ఉన్నట్లు కొత్త యాప్ ద్వారా ఆన్‌లైన్ చేసే పద్ధతి వల్ల పేదలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. దీనివల్ల ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎపిఒలు అవినీతి అక్రమాలకు పాల్పడే అవకాశం ఉంది. ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పనులు సాగించాలి. ఉపాధి కూలీలకు అండగా ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నిలుస్తోంది. ఈ నేపథ్యంలో సంఘం 29వ రాష్ట్ర మహాసభ పశ్చిమ ఏజెన్సీ ముఖద్వారమైన జంగారెడ్డిగూడెంలో డిసెంబర్ 8, 9, 10 తేదీల్లో జరగనుంది. ఈ మహాసభ సందర్భంగా ఆరో తేదీన పోలవరం నిర్వాసితులు, ఉపాధి కూలీలు, వ్యవసాయ కార్మికుల పోరాటాల చరిత్రతో కూడిన ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశాం. పేదలందరికీ ఉచిత వైద్యశిబిరం నిర్వహించబోతున్నాం. ఏడో తేదీన ప్రజావాగ్గేయకారుడు గోరేటి వెంకన్న, ప్రజానాట్యమండలి కళాకారులతో కూలోళ్ల ఆటపాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ మహాసభల జయప్రదానికి అంతా సహకరించాలి.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శుక్రవారం డాక్టరు బివి రాజు కాలేజీ ఆడిటోరియంలో జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు స్ఫూర్తిని కలిగించేది, నాణ్యతతో కూడిన విద్యనందించేది, ప్రయోజనకారులుగా తీర్చి దిద్దేది ఉపాధ్యాయులేనని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలియతీయడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. చదువు నేర్పిన వాడే ఉపాధ్యాయుడు కాదని, మనం ఏ వృత్తిని ఎంచుకున్నా అందులో నైపుణ్యం సాధించే విధంగా మనల్ని ప్రోత్సహించిన వాడే గురువు అని తెలిపారు. గురువులు అంకితభావంతో పనిచేసి దేశం కోసం ఉపయోగపడే విధంగా పౌరులను తయారు చేయాలన్నారు. ముఖ్యమంత్రి విద్య కోసం అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చడంతో పాటు విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి వారికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యనందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం నాడు - నేడు పనులు, విద్యా విధానం, పదో తరగతి పరీక్షలు, జెవికె కిట్ల పంపిణీ, నోటు పుస్తకాల పంపిణీ, ప్రత్యేక క్లాసులు, మాధ్యాహ్న భోజనం, మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై మండలాల వారీగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. పదో తరగతిలో రాష్ట్రంలో పశ్చిమగోదావరి జిల్లా ప్రథమ స్థానంలో ఉండేలా ఉపాధ్యాయులు టీమ్ వర్క్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ, ఎస్ఎస్ ఎపిసిపి.శ్యామ్ సుందర్, ఎంఇఒలు, డివైఇఒలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

అన్నే దంపతుల త్యాగం స్ఫూర్తిదాయకం

సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

ప్రజాశక్తి - భీమవరం

స్వాతంత్ర్య సమరయోధులు, భూ పోరాట ఉద్యమ నిర్మాతలు అన్నే దంపతుల త్యాగం స్ఫూర్తిదాయకమని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. అన్నే అనసూయమ్మ 6వ వర్ధంతి సభ భీమవరం మెంటే వారితోట సుందరయ్య భవనం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నే దంపతుల చిత్రపటానికి బలరాం పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం బలరాం మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో అనసూయమ్మ జన్మించారన్నారు. ఏలూరు తాలూకాలో భూమి కూలీ పోరాటాలు నిర్వహించడంలో అన్నే దంపతుల పోరాట పటిమ, త్యాగం మరువలేనిదన్నారు. ఏలూరు తాలూకాలో లింగపాలెం, టి.నర్సాపురం మండలాల్లో నిర్వహించిన భూ పోరాటాల ఫలితంగానే పేదలు భూములను అనుభవిస్తున్నారని తెలిపారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, ఒడుగు వెంకటేశ్వరరావు, నాగమణి, జి.రెఫాయేలు, ఎం.రాహుల్, కె.కోదండం, కె.రత్నకుమారి, ఎం.లత, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అన్నే దంపతుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

గత పాలకుల నిర్లక్ష్యం.. పారిశుధ్యం అస్తవ్యస్తం

ఉండి: గత పాలకుల నిర్లక్ష్యంతోనే గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైందని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు విమర్శించారు. శుక్రవారం ఎన్ఆర్‌పి అగ్రహారంలో రెండో రోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ఎక్కడ చూసినా పందులు బెడద ఎక్కువగా ఉందని, పందుల పెంపకందారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. పొత్తుల కోసం టిడిపి ఆరాటపడుతోందన్నారు. కార్యక్రమంలో సర్పంచి ఎస్.కనకదుర్గ వెంకటాచార్యులు, ఎంపిటిసి ఎం.సువర్ణలక్ష్మి శ్రీనివాస్, ఎంపిపి పాల్గొన్నారు.

వాతావరణ కలవరం..!

తుపాను హెచ్చరికలతో రైతుల్లో ఆందోళన

ఆచంటలో ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకుంటున్న కౌలు రైతులు

ప్రజాశక్తి - ఆచంట

మండలంలో శుక్రవారం వాతావరణం మారడంతో రైతుల గుండెల్లో గుబులు మొదలైంది. చేతికందొచ్చిన పంట ఎక్కడ చేయి జారిపోతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ భారీ వర్షం పడితే ఒక్క గింజ కూడా దక్కదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పు చేసి పెట్టుబడులు పెట్టామని ఈ తరుణంలో వాయుగుండం ఏర్పడితే కన్నీరే అని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో 11,350 ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారు. ప్రస్తుతం 50 శాతం మాత్రమే వరి కోతలు పూర్తయినట్లు మండల వ్యవసాయ అధికారి కె.రాజశేఖర్ తెలిపారు. ఆచంట, కొడమంచిలి, వల్లూరు, పెనుమంచిలి, ఆచంట వేమవరం, శేషమ్మ చెరువు, కరుగోరుమిల్లి, కందరవల్లి, భీమలాపురం తదితర గ్రామాల్లో ముమ్మరంగా వరి కోతలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తుపాను వస్తే చేతికందే పంట నీటి పాలవుతుందని వాపోతున్నారు. ఇప్పటికే సార్వా సాగుకు రైతులు భారీగా పెట్టుబడులు పెట్టి పీకలోతు అప్పుల్లో మునిగిపోయారు. ఆకుమడుల సమయంలో ఒకసారి, ఊడ్పుల సమయంలో రెండుసార్లు, వరదలతో రైతులు నష్టాల బారిన పడ్డారు. అన్నీ అధిగమించి తీరా పంట చేతికొచ్చిన సమయంలో తుపాను హెచ్చరికలు కలవరపెడుతున్నాయని లబోదిబోమంటున్నారు. భారీ వర్షాలు పడితే పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోవడంతో పాటు అప్పుల ఊబిలో కూరుకు పోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు.

పాలకొల్లు : పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం ఓ పక్క ఎండకాస్తూ మరో పక్క భారీ వర్షం పడింది. ఉదయం నుంచి కాసేపు ఎండ కాసేపు మబ్బులతో వాతావరణం దోబూచులాడింది. అయితే మధ్యాహ్నం ఎండకాస్తు భారీ వర్షం పడింది. దీంతో రోడ్లన్నీ బురదమయం అయ్యాయి. అకాల వర్షంతో కళ్లాల్లో ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

పాలకొల్లులో పడుతున్న వర్షం

గృహ నిర్మాణాల్లో ప్రగతి చూపాలి

సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ

ప్రజాశక్తి - నరసాపురం

గృహ నిర్మాణ శాఖ ఎఇలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ మండల ప్రత్యేక అధికారులు జగనన్న గృహ నిర్మాణ పథకంలో ప్రగతిని చూపాలని సబ్ కలెక్టర్ ఎం.సూర్య తేజ అన్నారు. శుక్రవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఛాంబర్లో గృహ నిర్మాణాల ప్రగతిపై మండల స్పెషల్ ఆఫీసర్లతో సబ్‌కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తయిన లేఔట్లలో లబ్ధిదారులతో గృహ నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణ శాఖ ఎఇలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ మంచి ఫలితాలు తీసుకురావాలని సబ్‌కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ ఎస్ఇ నాగార్జునరావు, అగ్రికల్చర్ డిఎఒ జెడ్.వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎ.రామస్వామి, డ్వామా పీడీ రాజేశ్వరరావు, నరసాపురం మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.


అధికారులతో సమీక్షిస్తున్న సబ్‌కలెక్టర్ సూర్యతేజ


పిహెచ్‌సికి డెలివరీ టేబుల్ అందజేస్తున్న ఎంపిపి వాసు రెడ్డి

పిహెచ్‌సికి డెలివరీ టేబుల్ అందజేత

ప్రజాశక్తి - పెనుమంట్ర

రోగుల సౌకర్యార్థం పిహెచ్‌సికి తన వంతు సహాయం అందజేస్తున్నట్లు ఎంపిపి హెచ్‌డిఎస్ చైర్మన్ కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసురెడ్డి) తెలిపారు. శుక్రవారం ఆలమూరు పిహెచ్‌సికి రూ.లక్ష విలువ చేసే డెలివరీ టేబుల్, గర్భిణులకు ప్రొటీన్ పౌడర్ డబ్బాలను డాక్టర్ ఎం.గంగు నాయుడు ఆధ్వర్యంలో వాసురెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వాసురెడ్డి మాట్లాడుతూ ప్రతినెలా గర్భిణులకు 2 చొప్పున ప్రొటీన్ పౌడర్ డబ్బాలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే దాతల సహకారంతో మరిన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గైనికాలజిస్ట్ డాక్టర్ మహాలక్ష్మి, డాక్టర్ కడలి ప్రవీణ్‌కుమార్, భట్టుమిల్లిగుంటూరు మాజీ సర్పంచి క్రిష్ణాఫర్, ఓడూరు సర్పంచి బుర్రా రవికుమార్, నెలమూరు, వెలగలేరు ఎంపిటిసిలు కర్రి లక్ష్మి, నాగరాజు లక్ష్మి, నెలమూరు ఉప సర్పంచి కొయ్యే మోహన్‌రావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సింగిల్ డెస్క్ విధానంలో పరిశ్రమలకు అనుమతి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు దరఖాస్తు చేసుకున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సింగిల్ డెస్క్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ జెవి మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఇప్పటి వరకు 17 మంది దరఖాస్తు చేసుకోగా వాటిలో 10 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశారని, మిగిలిన 7 దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా 80 యూనిట్లు మంజూరు చేయాలని లక్ష్యం తీసుకోగా ఇప్పటివరకు 89 దరఖాస్తులు బ్యాంకులకు పంపినట్లు తెలిపారు. వాటిలో 55 మంజూరు చేసి 36 దరఖాస్తులు నిర్ధారణ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వివిధ 53 మంది పరిశ్రమలదారులకు వివిధ రాయితీలు కింద రూ.2 కోట్ల 15 లక్షల 91 వేలు విడుదల చేసినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆదిశేషు, ఎలిడిఎం.రమణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇఇ వెంకటేశ్వరరావు, విద్యుత్ శాఖ ఇఇ షీరీఫ్‌ఖాన్ ఖాన్, కమర్షియల్ టాక్స్ అధికారి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు

ప్రజాశక్తి - పెనుమంట్ర

ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు అందిస్తోందని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కర్రి వెంకట నారాయణరెడ్డి (వాసు రెడ్డి) తెలిపారు. మల్లిపూడి, మార్టేరు రైతు భరోసా కేంద్రాల వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయన శుక్రవారం రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా వాసురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు అందిస్తోందని తెలిపారు. మండలంలో 40 క్వింటాళ్ల ఎంటియు 1121 శ్రీధృతి వంటి విత్తనాలను రైతులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీని ధర రూ.1129.80 కాగా ప్రభుత్వం సబ్సిడీపై రూ.150 ప్రతి 30 కేజీల బ్యాగ్‌ను ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మద్దాల ఇవ్వ దుర్గామాధురి, మార్టేరు సర్పంచి ఎం.కుమారి పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - పెనుగొండ

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తానేటి చిన్న బుల్లియ్య ఆధ్వర్యంలో తహాశీల్దార్ గురుమూర్తికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు ప్రతినెలా పింఛను రూ.6,000 ఇవ్వాలని, ప్రత్యేక సంక్షేమ బోర్డు కార్పొరేషన్‌కు ఏటా రూ.10 కోట్లు కేటాయించాలని, మూడు చక్రాల వాహనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు కె.వెంకటేశ్వరరావు, జి.ఆంజనేయులు, ఎల్.రమేష్, జి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బాలసత్వం నిర్మూలనకు పోరాడాలి

ప్రజాశక్తి - మొగల్తూరు

ప్రస్తుత వ్యవస్థలో నేటికీ ప్రజల్లో బానిసత్వం పోలేదని కౌన్సిల్ ఫర్ సిటిజన్స్ రైట్స్ జిల్లా ఇన్‌ఛార్జి నల్లి నాగరాజు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యక్తుల అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, బాల కార్మికులు, బలవంతపు వివాహాలు తదితర విషయాలపై ఆయన మాట్లాడారు. ప్రతి 10 మంది పిల్లల్లో ఒకరు బానిసలుగా ఉన్నారన్నారు. బానిసత్వం నిర్మూలించడంపై ప్రభుత్వాలు దృష్టి సారించాలన్నారు. బానిసత్వం నిర్మూలనకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌లో వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటరు పూలపల్లిలో ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం కార్యక్రమం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్ శుక్రవారం ప్రారంభించారు. గర్భిణులకు, బాలింతలకు, శిశువులకు, అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులకు పలు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.

రత్నకుమార్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - నరసాపురం

రత్నకుమార్ సేవలు అభినందనీయమని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ అన్నారు. స్థానిక వైఎన్ కళాశాలలో ఒకేషనల్ ఇఐటి విభాగంలో పనిచేస్తున్న డార్టర్ లైశెట్టి రత్నకుమార్ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ అధ్వర్యంలో ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పన ఫణి అధ్యక్షత వహించారు. అనంతరం రత్నకుమార్‌ను ఘనంగా సత్కరించారు.

4న ఘంటసాల సంగీత విభావరి

ప్రజాశక్తి - పాలకొల్లు

ఈ నెల నాలుగో తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాలులో ఘంటసాల శత జయంతి సందర్భంగా గాయకులతో సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు ఘంటసాల సంగీత కళా పరిషత్ కన్వీనర్ నరసింహమూర్తి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల గీతాలు గానం చేసేందుకు రాష్ట్రంలోని గాయకులు పాల్గొనవచ్చని చెప్పారు. నృత్య ప్రదర్శన కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

కిషోర బాలికల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి - మొగల్తూరు

కిషోర బాలికలకు ప్రభుత్వం కల్పిస్తున్న హక్కులపై సిడిపిఒ ఊర్మిళ అవగాహన కల్పించారు. శుక్రవారం మొగల్తూరు పెనుమత్స రంగరాజ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్‌విఆర్.మూర్తిరాజు అధ్యక్షతన కిషోర బాలికలకు నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రత, మహిళలపై హింస, బాల్యవివాహాలు గురించి అవగాహన కల్పించారు. 100, 1098, 112, 181 హెల్ప్ లైన్ నెంబర్ల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మావతి, హెల్త్ సిబ్బంది సాంబశివరావు పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు తరలిన టిడిపి నేతలు

ప్రజాశక్తి - పాలకోడేరు

టిడిపి అధినేత చంద్రబాబు తలపెట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెంలో నిర్వహించిన బహిరంగ సభకు మండలం నుంచి టిడిపి నేతలు తరలివెళ్లారు. ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు, మండల అధ్యక్షులు దెందుకూరు ఠాగూర్ కోటేశ్వరరావు (కోటి రాజు) సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు.

భీమవరం రూరల్ :'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని ప్రారంభించి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటిస్తున్న నారా చంద్రబాబు నాయుడు తాడేపల్లిగూడెం సభకు శుక్రవారం భీమవరం నియోజకవర్గ టిడిపి నాయకులు బయలుదేరి వెళ్లారు. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద కార్లు, మోటార్ సైకిల్ ర్యాలీని రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి జెండా ఊపి ప్రారంభించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

సమిష్టి కృషితోనే జనసేన గెలుపు

ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తుగ నాగరాజు


ఏలూరుపాడులో జుత్తుగ నాగరాజుకు హారతిలిస్తున్న మహిళలు

ప్రజాశక్తి - కాళ్ల

2024 ఎన్నికల్లో జనసేన పార్టీని అధికారంలోకి తీసుకురావాలని జన సైనికులు సమిష్టి కృషి చేయాలని పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తుగ నాగరాజు పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు ఏలుబండి రామాంజనేయులు ఆధ్వర్యంలో జువ్వలపాలెం, ఏలూరుపాడు గ్రామ జనసేన నాయకులతో ఆత్మీయ సమావేశాలు శుక్రవారం నిర్వహించారు. ఏలూరుపాడులో నాగరాజుకు మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జుత్తుగ నాగరాజు మాట్లాడుతూ జనసేన బలోపేతానికి జన సైనికులు సమిష్టి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉండి నియోజకవర్గంలో జనసేనను ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని, ఎల్లప్పుడూ ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. జువ్వలపాలెం, ఏలూరుపాడు గ్రామాల నుంచి 100 మంది కార్యకర్తలు, ముఖ్యంగా మహిళలు జనసేనలో చేరారు. అనంతరం జువ్వలపాలెం గ్రామ కమిటీ అధ్యక్షులుగా బివర నానిబాబు, ఏలూరుపాడు గ్రామ అధ్యక్షులుగా యాదాల వెంకటేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏలూరుపాడు జనసేన నాయకులు నిమ్మకాయల సాయికుమార్ మాట్లాడుతూ జుత్తుగ నాగరాజు, రాము సహకారంతో ఏలూరుపాడు గ్రామంలో జనసేన బలోపేతానికి కృషి చేస్తున్నామని, ఏలూరుపాడు పెదపేట చర్చి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ స్టార్‌ను సందర్శించి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గవరభక్తి కాళ్ల మండల ఉపాధ్యక్షులు ఓగిరాల రాజేష్, గడి రాము, ప్రధాన కార్యదర్శులు ఇర్రింకి జగన్, ఆరేటి దిలీప్, నిమ్మకాయల సాయి కుమార్, కార్యదర్శులు యర్ర రవికుమార్, మేటూరి కృష్ణ, కనగల మణికంఠ, గ్రామ అధ్యక్షుడు బందారు సోమేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళలపై అత్యాచారాలు అరికట్టాలి


మాట్లాడుతున్న సెక్టార్ సూపర్‌వైజర్ కాంతకుమారి

ప్రజాశక్తి - పెనుమంట్ర

పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడానికి సమాజం కృషి చేయాలని ఐసిడిఎస్ ఇరగవరం సెక్టార్ సూపర్‌వైజర్ ఎన్.కాంతకుమారి అన్నారు. శుక్రవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కారరపురం అంగన్‌వాడీ కేంద్రం వద్ద మహిళలపై జరుగుతున్న హింసపై వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల క్షేమం, వారి భద్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం కాంతకుమారి మాట్లాడుతూ పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టడంలో సమాజం బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మద్దా నాగమణి, ఎంపిటిసి పెళ్లి కాంతకుమారి, వార్డ్ మెంబర్ భోగి ఐడిరాజు, ఎఎన్ఎం రోజా కుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు ముసలమ్మ, రమాదేవి, దైవ కృష్ణ పాల్గొన్నారు.

దుర్గారావు కుటుంబానికి బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి - ఆచంట

కొడమంచిలిలో ఆకుల దుర్గారావు (47) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆయన భార్యకు వైఎస్ఆర్ బీమా రూ.10 వేల సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షులు సుంకర సీతారామ్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సీతారామ్ మాట్లాడుతూ కుటుంబ యజమానిని కోల్పోయిన వారిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ పథకం ప్రవేశ పెట్టారన్నారు. మిగిలిన రూ.90 వేలు నేరుగా ఆమె బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ కుసుమే శ్రీరామ్మూర్తి, వాలంటీర్ పెచ్చెట్టి వెంకట రమణ, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ డానియేలు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : సబ్‌కలెక్టర్

ప్రజాశక్తి - నరసాపురం

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సబ్ కలెక్టర్ ఎం.సూర్య తేజ పిలుపునిచ్చారు. వైఎన్ కళాశాలలో సామాజిక సేవా విభాగం (కమ్యూనిటీ సర్వీస్ సెంటర్) ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా ఎం.సూర్యతేజ శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు వాతావరణం కాలుష్య భరితంగా ఉందని, దానికి కారణం మనమేనని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం, వాహనాల వినియోగం, పరిశ్రమలు, అనేక కారణాల వాతావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయన్నారు. దీన్ని నివారించే విధానం కూడా మనమే చూడాలన్నారు. వీలైనంత వరకూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అప్పన ఫణి, పీజీ డైరెక్టర్ ఎన్.చింతారావు, కళాశాల డీన్ గంధం శ్రీరామకృష్ణ పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు దస్తావేజులు పంపిణీ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 39వ వార్డు దుర్గాపురం ప్రాంతానికి చెందిన టిడ్కో గృహాల లబ్ధిదారులకు శుక్రవారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసిన దస్తావేజులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిఒక్కరూ సొంతిల్లు కలిగి ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి పైగానే పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేసి పట్టాలను కూడా ఇచ్చినట్లు తెలిపారు. మొదటి విడతగా గృహ నిర్మాణాలు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. అంతేకాకుండా టిడ్కో లబ్ధిదారులకు గృహాలను అప్పగించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. టిడిపి ప్రభుత్వం అర్ధాంతరంగా గృహ నిర్మాణాలను మధ్యలోనే నిలిపివేసిందని, జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే ఈ గృహ నిర్మాణాలను పూర్తి చేసి అన్ని మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు అప్పగిస్తున్నామని చెప్పారు. గృహ నిర్మాణాల విషయంలో, లబ్ధిదారులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రజలు మరింత బలపడి, ప్రభుత్వానికి అండగా నిలబడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ బి.వెంకటరమణ, వైసిపి నాయకులు కొల్లి ప్రసాద్, కోయ శ్రీరామ్మూర్తి, ఎర్రవరపు సూర్యనారాయణ, బంకపల్లి వెంకన్న, వలవల బాబి పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలతో కళాశాల యాజమాన్యం

ఎస్‌కెఎస్‌డి విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - తణుకురూరల్

జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా కొడమంచిలి హైస్కూల్లో జరిగిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో ఎస్‌కెఎస్‌డి మహిళా జూనియర్ కళాశాలకు చెందిన బాలికల జట్టు ద్వితీయ స్థానం సాధించారని కళాశాల ప్రిన్సిపల్ బిహెచ్ హిమబిందు తెలిపారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థినులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చడం చాలా ఆనందంగా ఉందన్నారు. గెలుపొందిన విద్యార్థినులకు సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్యఉషారాణి, జాయింట్ సెక్రటరీ చిట్టూరి వెంకటకృష్ణారావు, కోశాధికారి నందింగం సుధాకర్, ఎఒ డి సుబ్బారావు, ఫిజికల్ డైరెక్టర్స్ ఎం.శ్రీనివాసరావు, ఎం.రత్నకుమారి అభినందనలు తెలిపారు.

సిఐటియు రాష్ట్ర మహాసభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - పెనుమంట్ర

సిఐటియు16వ రాష్ట్ర మహాసభ జనవరి 2, 3, 4 తేదీలో భీమవరంలో నిర్వహించనున్నట్లు మండల కార్యదర్శి కె.ప్రసాద్ తెలిపారు. పెనుమంట్రలో శుక్రవారం నిర్వహించిన మండల మహాసభలో ఆయన మాట్లాడారు. సిఐటియు 1970లో ఏర్పడిందని, అప్పటి నుంచి కార్మికుల కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తుందని చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధి, రైస్ మిల్లులు, స్పిన్నింగ్స్, పేపర్, ఆయిల్, షుగర్, జ్యూట్ వంటి పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. కార్మికులకు, ఉద్యోగులకు నష్టం చేసే ప్రయివేటీకరణ, సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుందన్నారు. మోడీ విధానాలపై పెద్దఎత్తున సిఐటియు ఉద్యమాలు నిర్వహించడం కోసం ఈ మహాసభలో చర్చించనున్నారని చెప్పారు.

భీమవరం రూరల్ : సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం వెంప గ్రామం కొత్తపేటలోని భవనంలో స్కీం వర్కర్లు, ఆశా, అంగన్వాడీలు, విఒలు, మధ్యాహ్న భోజన, పంచాయతీ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇంజేటి శ్రీనివాస్ మాటాడుతూ నిరంతరం ఉద్యోగ, కార్మికుల సమస్యలపై పనిచేస్తున్న సిఐటియు 16వ రాష్ట్ర మహాసభ జనవరి 2, 3, 4 తేదీల్లో భీమవరంలో జరుగుతాయన్నారు. మహాసభ నిర్వహణకు దాతలు, వర్తక వాణిజ్య పారిశ్రామిక సంస్థలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, రైతులు, ప్రజలు ఆర్థిక సహకారం అందించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎఎస్‌ఎన్‌ఎం కళాశాలలో 13న గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - పాలకొల్లు

మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి

ఈ నెల 13వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు పాలకొల్లు ఎఎస్‌ఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేట్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ రాజరాజేశ్వరి చెప్పారు. కళాశాలలో ఆమె శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ కళాశాలలో తొలిసారి ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ఎం.జగన్నాధరావు, విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ పోల భాస్కర్ హాజరవుతారని చెప్పారు. గత ఐదు సంవత్సరాల్లో కళాశాల నుంచి 1700 మంది గ్రాడ్యుయేట్ పొందారని, వీరికి సభాముఖంగా సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. వీరిలో 65 శాతం మందికి మెసేజ్‌లు ఇచ్చామని చెప్పారు. ప్రతి కోర్సులో మొదటి స్థానం సాధించిన వారికి బంగారు పతకం ఇస్తామని, పూర్వ విద్యార్థులు స్పాన్సర్ చేస్తే వారి పేరు ఒకవైపు మరోవైపు కళాశాల లోగోతో బహూకరిస్తామని చెప్పారు. కళాశాలలో అనేక కొత్త కోర్సులతో పాటు పిజి కోర్సులు నడుపుతున్నట్లు చెప్పారు. ఆమెతో పాటు అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ కృష్ణ ఉన్నారు.

నేడు సిపిఎం నేత పిర్ల స్వామి సంస్మరణ సభ

ప్రజాశక్తి - పాలకోడేరు

శృంగవృక్షం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ సభ్యులు గణేశుల పిర్ల స్వామి సంస్మరణ సభ ఆయన స్వగృహం వద్ద నిర్వహించనున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి ఆసిరియా శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పిర్ల స్వామి అనారోగ్యంతో మృతి చెందారని తెలిపారు. ఆయన సిపిఎం సీనియర్ సభ్యులుగా ముఖ్యంగా పార్టీ గ్రామ శాఖలో కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. పిర్ల స్వామి స్వగృహం వద్ద నిర్వహించే సంస్మరణ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ పాల్గొంటారని తెలిపారు.

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

మండలంలోని చింతపర్రు గ్రామానికి చెందిన బొత్తుల నాగముణింద్రపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కింద కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ కె.శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... నాగముణింద్ర గల్ఫ్‌లో ఉపాధి పొందుతూ సోషల్ మీడియాలో ఎస్‌సిల గురించి అసభ్య పదజాలంతో వీడియోలను పెట్టడంతో అతనిపై ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు సిర్ర అజయ్ బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌సి, ఎస్‌టి, అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నాగముణింద్ర ప్రస్తుతం గల్ఫ్‌లో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలి

మొగల్తూరు :మండలంలోని గ్రామాల్లో ఉన్న లే అవుట్‌లో ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి సిబ్బందికి సూచించారు. మొగల్తూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం ఆమె లే అవుట్లను సందర్శించారు. మోడీ, కొత్తకాయలతిప్ప తదితర గ్రామాల్లోని లే అవుట్లను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఆర్‌సి ఆనంద్ కుమార్, తహాశీల్దార్ జి.అనితకుమారి, ఎపిఒ వై శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ జె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

పాలకొల్లు :అన్నా క్యాంటీన్ వద్ద ఆచంట నియోజకవర్గ ఇలపర్రు పంచాయతీ అంబోతులదిబ్బ గ్రామానికి చెందిన కుసుమే కుటుంబరావు పేదలకు శుక్రవారం ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుటుంబరావుకు టిడిపి నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు ప్లేట్లు అందజేత

ప్రజాశక్తి - పెనుమంట్ర

నెగ్గిపూడికి చెందిన తన్నీరు మొదటి పుట్టినరోజు సందర్భంగా ఆమె నానమ్మ వింతపల్లి దైవకృప ఎంపిపి స్కూల్ (ఎలిఫ్) విద్యార్థులకు భోజనం ప్లేట్లు, స్కూలుకు 10 లీటర్ల కుక్కర్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎక్స్ ఆర్మీ సురేష్ రెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయిని సునీతకు శుక్రవారం అందజేశారు. అనంతరం బర్త్ కేకును కట్ చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథి మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నక్కా నరేష్ కుమార్ మాట్లాడారు. పేదలకు సేవలందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

పాస్టర్లకు దుస్తులు అందజేత

ప్రజాశక్తి - పెనుమంట్ర

మండల యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ ఐక్య క్రిస్మస్ వేడుకల్లో సర్పంచి తాడిపర్తి ప్రియాంక శుక్రవారం అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచి భూపతి రాజు వెంకట శ్రీనివాసరాజు, మండల వైసిపి నాయకులు గాదిరాజు సాయిరామరాజు ఆర్థిక సహాయంతో పెనుమంట్ర మండల యునైటెడ్ అసోసియేషన్‌లో 50 మంది పాస్టర్లకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చైర్మన్ వెలగల వెంకటరమణ (మిస్సమ్మ), వైసిపి నాయకులు తాడిపర్తి ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

పల్లెల్లో క్రిస్మస్ స్టార్ల సందడి

ప్రజాశక్తి - కాళ్ల

పల్లెల్లో క్రిస్మస్ స్టార్ల సందడి నెలకొంది. కాళ్ల, ఏలూరుపాడు, కోపల్లె, పెదఅమిరం, జక్కరం గ్రామాల్లో స్టార్లతోపాటు పశువుల పాక నమూనాలు చూపరులను ఆకట్టుకున్నాయి. చర్చిలకు విద్యుత్ దీపాలంకరణలు చేశారు. ఏలూరుపాడు సిఎస్-ఎస్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు 25 అడుగుల క్రిస్మస్ స్టార్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ కుటుంబరావు, దళిత నాయకుడు కోనా జోసెఫ్, జనసేన ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తుగ నాగరాజు పాల్గొన్నారు.

పేరు మార్పు

నా పాత పేరు **పొన్నాడ సత్యవతి, తండ్రి: వెంకట్రావు** అను నేను **కోటిచుక్కల హేమ సత్యవతి, భర్త: రవికుమార్,** డో.నెం. 1-121, రజకవీధి, మండపాక, తణుకు మండలం, ప॥గో॥జిల్లా-534218 నివాసి అయిన నేను ఇందుమూలముగా పత్రికా ముఖముగా తెలియజేయునదేమనగా **నాపేరు కోటిచుక్కల హేమ సత్యవతిగా పిలుస్తారని అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలకు ఇదే పేరు అవును అని ధృవీకరిస్తున్నాను.**

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
భీమవరం బ్రాంచ్

డి.నెం.2-1-39, రామ్స్ ప్లాజా, జె.పి.రోడ్డు, భీమవరం-534202.
☎ 08816-222540, 224124/125, e-mail: iob1091@iob.in

Touching Hearts Spreading Smiles

(అనుబంధం-IV) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీ కలిదిండి రంగరాజు, తండ్రి: నరసింహారాజు** మరియు **2) శ్రీ కలిదిండి రామాంజనేయరాజు, తండ్రి: రంగరాజు,** డోర్ నెం.1.120, ఆంధ్రాబ్యాంక్ ఎదురు, వెంప గ్రామము, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా (ఇప్పటి నుండి 'ఋణగ్రహీతలు'గా పేర్కొనబడును), **3) శ్రీ కలిదిండి లక్ష్మీ నరసింహరాజు, తండ్రి: రంగరాజు, 4) శ్రీమతి కలిదిండి రమావతి, భర్త: రంగరాజు, 5) శ్రీమతి పెనుమత్స వెంకట నాగ అనూరాధ, భర్త: సూర్యనారాయణరాజు,** డోర్ నెం.1.120, ఆంధ్రాబ్యాంక్ ఎదురు, వెంప గ్రామము, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా **(హామీదారులు)** వార్లను నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **ది.29.05.2022 నాటికి రూ.45,65,282/-** మరియు బకాయి మొత్తం జమచేసే తేదీవరకు ఒప్పందం ప్రకారం దరిమిలా కాంట్రాక్ట్యువల్ రేటున తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినందిగా **ది.29.05.2022** న డిమాండ్‌నోటీసు జారీచేయబడినది.

1) ఋణగ్రహీతలు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, పైన పేర్కొన్న చట్టంలోని, 8వ నిబంధనతో సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తులను **30 నవంబర్ 2022**వ తేదీన దిగువ సంతకందారు స్వాధీనము చేసుకోవడమైనదని, ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
2) ఈ ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. ఏదేని లావాదేవీలు జరిపినట్లయితే అవి **ది.29.05.2022 నాటికి రూ.45,65,282/-** మరియు బకాయి మొత్తం జమచేసే తేదీవరకు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారము జమకూడు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొ॥ **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** తనఖాకు లోబడి ఉంటాయి. పైన తెలిపిన డిమాండ్ నోటీసు జారీచేసిన తేదీనుండి తరువాత ఏదేని చెల్లించినవి మినహాయించవలయును. స్వాధీనపు నోటీసునాటికి బకాయి మొత్తము **రూ.48,38,761/-** మరియు బకాయి మొత్తం జమచేసే తేదీవరకు ఒప్పందం ప్రకారం దరిమిలా కాంట్రాక్ట్యువల్ రేటున తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చుల మొత్తంతో సహా ఛార్జీలకు లోబడి ఉంటాయి.
3) సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు లభ్యమయ్యే సమయము గురించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) ని బకాయిదారులు గమనించగలరు.

స్థిరాస్తుల యొక్క వివరములు

ఐటమ్ నెం.I- **1)** శ్రీ కె.రంగరాజు, తండ్రి: నరసింహారాజు, **2)** శ్రీ కె.రామాంజనేయరాజు, తండ్రి: రంగరాజు, **3)** శ్రీ కె.లక్ష్మీనరసింహరాజు, తండ్రి: రంగరాజు, **4)** శ్రీమతి పెనుమత్స వెంకట నాగ అనూరాధ, భర్త: సూర్య నారాయణ రాజు గార్ల పేరునగల ఆస్తి.

ప్లాట్ నెం.1: ఆర్‌యస్ నెం.292/బి2 నందు మొత్తం య॥ 1.93 సెం॥ విస్తీరములోని య॥ 0.50 సెం॥ విస్తీర్ణముగల ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** కలిదిండి సత్యనారాయణరాజు యొక్క స్థలము; **పడమర:** కలిదిండి సూరపరాజు మరియు ఇతని కుమారుని యొక్క స్థలము; **ఉత్తరం:** పంట కాలువ; **దక్షిణం:** ఆర్‌యస్ నెం.292/బి3 లోని స్థలము. **ప్లాట్ నెం.2:** ఆర్‌యస్ నెం.292/బి3 నందు య॥ 1.73 సెం॥ విస్తీరముగల ఆస్తి. **ప్లాట్ నెం.3:** ఆర్‌యస్ నెం.292/ఎ5 నందు మొత్తం య॥ 0.92 సెం॥ విస్తీరములోని య॥ 0.46 సెం॥ విస్తీర్ణముగల ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** కలిదిండి రామకృష్ణరాజు యొక్క స్థలము; **పడమర:** కనుమూరి రఘుపతిరాజు యొక్క స్థలము; **ఉత్తరం:** పుంత; **దక్షిణం:** పంట కాలువ. **(పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, మొగల్తూరు యస్‌ఆర్‌ఓ, వెంప గ్రామము నందు ప్లాట్ నెం.1 నుండి 3 వరకు మొత్తం విస్తీర్ణం య॥ 2.69 సెం॥).**

ఐటమ్ నెం.II- **1)** శ్రీ కె.రంగరాజు, తండ్రి: నరసింహారాజు, **2)** శ్రీ కె.రామాంజనేయరాజు, తండ్రి: రంగరాజు, **3)** శ్రీ కె.లక్ష్మీనరసింహరాజు, తండ్రి: రంగరాజు, **4)** శ్రీమతి పెనుమత్స వెంకట నాగ అనూరాధ, భర్త: సూర్య నారాయణ రాజు గార్ల పేరునగల ఆస్తి.

ప్లాట్ నెం.1: ఆర్‌యస్ నెం.337/4 నందు మొత్తం య॥ 2.80 సెం॥ విస్తీరములోని య॥ 0.19 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** కలిదిండి లక్ష్మీనరసయ్య యొక్క స్థలము; **పడమర:** కలిదిండి చిన సత్యనారాయణరాజు యొక్క స్థలము; **ఉత్తరం:** దాట్ల రంగరాజు యొక్క స్థలము; **దక్షిణం:** కలిదిండి నరసింహరాజు యొక్క స్థలము. **ప్లాట్ నెం.2:** ఆర్‌యస్ నెం.337/4 నందు మొత్తం య॥ 2.80 సెం॥ విస్తీరములోని య॥ 0.19 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** దాట్ల రంగరాజు యొక్క స్థలము; **పడమర:** ''బి'' 2వ అయిటమ్ యొక్క స్థలము ఆస్తి; **ఉత్తరం:** కలిదిండి రంగరాజు యొక్క స్థలము; **దక్షిణం:** కలిదిండి సత్యనారాయణరాజు యొక్క స్థలము. **ప్లాట్ నెం.3:** ఆర్‌యస్ నెం.337/5 నందు మొత్తం య॥ 3.15 సెం॥ విస్తీరములోని య॥ 0.16 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఆర్‌యస్ నెం.337/4 యొక్క స్థలము 2వ అయిటమ్ ఆస్తి; **పడమర:** ''బి'' షెడ్యూలు యొక్క స్థలము నరసింహరాజు ఇల్లు; **ఉత్తరం:** కలిదిండి రంగరాజు యొక్క స్థలము; **దక్షిణం:** పుంత. **ప్లాట్ నెం.4:** ఆర్‌యస్ నెం.337/4 నందు మొత్తం య॥ 2.80 సెం॥ విస్తీరములోని య॥ 0.00 5/8 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ''బి'' షెడ్యూలు యొక్క స్థలము 5వ అయిటమ్; **పడమర:** కలిదిండి రామ కృష్ణంరాజు యొక్క స్థలము; **ఉత్తరం:** గ్రామకంతం పుంత యొక్క స్థలము; **దక్షిణం:** కలిదిండి రామ కృష్ణంరాజు యొక్క స్థలము. **ప్లాట్ నెం.5:** ఆర్‌యస్ నెం.351/9 నందు మొత్తం య॥ 1.39 సెం॥ విస్తీరములోని య॥ 0.11 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** కె.లక్ష్మీనరసయ్య మరియు ఇతరుల యొక్క స్థలము; **పడమర:** ''ఎ'' షెడ్యూలు యొక్క స్థలము 6వ అయిటమ్; **ఉత్తరం:** బి షెడ్యూలు యొక్క స్థలము య॥ 0.30 సెంట్లు; **దక్షిణం:** దాట్ల రంగరాజు యొక్క ఆస్తి ఇంటి స్థలము. **ప్లాట్ నెం.6:** ఆర్‌యస్ నెం.351/7 నందు మొత్తం య॥ 0.32 సెం॥ విస్తీరములోని య॥ 0.23 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఆర్‌యస్ నెం.351/9 లోని స్థలము; **పడమర:** ఆర్‌యస్ నెం.351/6 లోని ''బి'' షెడ్యూలు యొక్క స్థలము; **ఉత్తరం:** పెనుమత్స సోమరాజు & ఇతరుల యొక్క స్థలము; **దక్షిణం:** ఆర్‌యస్ నెం.357/4 లోని స్థలము ''ఎ'' షెడ్యూల్ 2వ అయిటమ్. **ప్లాట్ నెం.7:** (పార్టీషన్ డీడ్ యొక్క ''బి'' షెడ్యూలు నుండి మరియు వెలుపల) ఆర్‌యస్ నెం.337/4 నందు మొత్తం య॥ 2.80 సెం॥ విస్తీరములోని య॥ 0.08 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** కె.లక్ష్మీ నారసయ్య యొక్క స్థలము 57.1; **పడమర:** ''కలిదిండి చిన సత్యనారాయణరాజు'' యొక్క స్థలము 691; **ఉత్తరం:** కె.రంగరాజు యొక్క ఆస్తి; **దక్షిణం:** పుంత 1221. **ప్లాట్ నెం.8:** ఆర్‌యస్ నెం.337/4 నందు మొత్తం య॥ 2.80 సెం॥ విస్తీరములోని య॥ 0.16 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ''ఎ'' షెడ్యూల్ యొక్క స్థలము 2వ అయిటమ్; **పడమర:** కలిదిండి సత్యనారాయణరాజు యొక్క స్థలము; **ఉత్తరం:** ఆర్‌యస్ నెం.351/6 లోని స్థలము, 5వ అయిటమ్; **దక్షిణం:** ఆర్‌యస్ నెం.337/5 లోని స్థలము 3వ అయిటమ్. **ప్లాట్ నెం.9:** ఆర్‌యస్ నెం.337/5 నందు మొత్తం య॥ 3.15 సెం॥ విస్తీరములోని య॥ 0.44 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఎ షెడ్యూల్ యొక్క ఇంటి ఆస్తి; **పడమర:** కలిదిండి కృష్ణంరాజు యొక్క స్థలము; **ఉత్తరం:** కలిదిండి నరసింహరాజు యొక్క ఇతర స్థలము; **దక్షిణం:** పుంత. **ప్లాట్ నెం.10:** ఆర్‌యస్ నెం.337/4 నందు మొత్తం య॥ 2.80 సెం॥ విస్తీరములోని య॥ 0.00 5/8 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** పార్టీషన్ డీడ్ యొక్క బి షెడ్యూల్‌లో పేర్కొనబడిన ఇతర స్థలము-151; **పడమర:** కె.రామకృష్ణంరాజు మరియు కుమారుల యొక్క స్థలము-151; **ఉత్తరం:** గ్రామ కంతం నుండి కొంతమేరకు పి.యన్.రాజు యొక్క గోడ కొంతమేరకు; **దక్షిణం:** కె.రామకృష్ణంరాజు యొక్క కుమారుల స్థలము-851. **ప్లాట్ నెం.11:** ఆర్‌యస్ నెం.351/6 నందు మొత్తం య॥ 0.25 సెం॥ విస్తీరములోని య॥ 0.17 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** పార్టీషన్ డీడ్ యొక్క ఎ షెడ్యూల్‌లో పేర్కొనబడిన ఆస్తి; **పడమర:** కె.సత్యనారాయణరాజు యొక్క స్థలము; **ఉత్తరం:** పెనుమత్స నరసింహరాజు యొక్క స్థలము; **దక్షిణం:** బి షెడ్యూలులో పేర్కొనబడిన ఇతరుల స్థలము. **ప్లాట్ నెం.12:** ఆర్‌యస్ నెం.351/9 నందు మొత్తం య॥ 1.39 సెం॥ విస్తీరములోని య॥ 0.30 సెం॥ విస్తీర్ణముగల జిరాయితీ మెట్ట భూమి ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** కె.లక్ష్మీనరసయ్య మరియు ఇతరుల యొక్క స్థలము; **పడమర:** ఎ షెడ్యూలులో పేర్కొనబడిన ఇతరుల యొక్క స్థలము; **ఉత్తరం:** పెనుమత్స సోమరాజు యొక్క స్థలము; **దక్షిణం:** కలిదిండి లక్ష్మీనరసయ్య మరియు ఇతరుల యొక్క స్థలము. **(పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, నరసాపురం సబ్ డివిజన్, మొగల్తూరు యస్‌ఆర్‌ఓ, వెంప గ్రామము నందు ప్లాట్ నెం.1 నుండి 12 వరకు మొత్తం విస్తీర్ణం య॥ 2.154 సెం॥).**

ఐటమ్ నెం.III- **1)** శ్రీమతి కె.రమావతి, భర్త: రంగరాజు, **2)** శ్రీ కె.రంగరాజు, తండ్రి: నరసింహరాజు, **3)** శ్రీ కె.రామాంజనేయ రాజు, తండ్రి: రంగరాజు, **4)** శ్రీ కె.లక్ష్మీ నరసింహరాజు, తండ్రి: రంగరాజు, **5)** శ్రీమతి పెనుమత్స వెంకట నాగ అనూరాధ, భర్త: సూర్యనారాయణరాజు పేరునగల ఆస్తి. పశ్చిమగోదావరి జిల్లా, మొగల్తూరు యస్‌ఆర్‌ఓ, మొగల్తూరు సబ్-డివిజన్, వెంప గ్రామపంచాయతీ, వెంప గ్రామము, ఆర్‌యస్ నెం.268 నందు మొత్తం య॥ 3.37 సెం॥ విస్తీరములోని య॥ 1.37 సెం॥ విస్తీర్ణముగల ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** దాట్ల వరహాలరాజు యొక్క స్థలము; **పడమర:** కె.వి.సూర్యసుబ్బరాజు యొక్క స్థలము; **ఉత్తరం:** కె.రంగరాజు యొక్క మిగిలిన ఆస్తి; **దక్షిణం:** రోడ్డు.

తేది : 30-11-2022
ప్రదేశం : భీమవరం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్